జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్గొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 20 సెప్టెంబర్ 2026 పేజీలు:11




## దేవరకొండలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు రూ. 10,000 విరాళం అందించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

**దేవరకొండ, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి) :**
దేవరకొండ పట్టణంలోని 16వ వార్డు, శ్రీ సాయి నగర్ కాలనీలో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ ఉదారత చాటుకున్నారు. ఉత్సవాల నిర్వహణ కోసం ఆయన రూ. 10,000/- (పది వేల రూపాయలు) నగదు విరాళాన్ని అందజేశారు.శ్రీ సాయి నగర్ కాలనీ వినాయక మండప కమిటీ సభ్యులకు ఈ విరాళాన్ని అందజేసిన సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ. .ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఆ విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. వివరాలు 2లో

# కోదాడలో ఉద్యోగ జాతర..

- 350 కంపెనీలు.. 5,725 మందికి ప్రాథమిక ఎంపిక
- త్వరలో టాస్క్ కేంద్రం ఏర్పాటు..
- నిరుద్యోగులకి ఉద్యోగం వచ్చే వరకు అభ్యర్థులకు అండగా ఉంటాం...
- మంత్రి శ్రీధర్‌బాబు,- మంత్రి రాష్ట్ర నీటిపారుదల పౌరసరపరాల మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**
కోదాడలో నిర్వహించిన భారీ మెగా జాబ్‌మేళా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాల వేదికగా నిలిచింది. 350కి పైగా కంపెనీలు పాల్గొనగా,5,725 మంది అభ్యర్థులను ప్రాథమికంగా ఉద్యోగాలకు ఎంపిక చేశారు.ఎంపికైన వారికి రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ నియామక పత్రాలను అందజేశారు. మిగతా 2 లో





# పుస్తకాల బ్యాగ్ కు సెలవు... ఆటపాటలతో చదువు!

## – వెంపటి ఎంపీపీఎస్ లో ఘనంగా నో బ్యాగ్ డే, బాలసభపింక్ కలర్ డే

**వెంపటి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటి లో నో బ్యాగ్ డే, బాల సభ, పింక్ కలర్ డే కార్యక్రమాలను శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. పుస్తకాల భారానికి ఒకరోజు దూరంగా ఉంచి విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, పరిశీలనాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందించేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. మిగతా 2 లో





# కోదాడలో ఉద్యోగ జాతర..

మొదటిపేజీ తరువాయి





జాబ్‌ళాను ప్రారంభించి మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ...

గ్రామీణ ప్రాంతాల యువతకు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ జాబ్ మేళా ను నిర్వహించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పెద్ద పెద్ద కంపెనీల వరకు యువత యువత పరిగెత్తే పరిస్థితి రావద్దు అని ఉద్దేశంతో యువత వద్దకు పెద్ద కంపెనీలను తీసుకురావాలని ఆలోచనతో జాబ్‌మేళా ఏర్పాటు చేశామన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా, నల్లగొండ జిల్లాలో పాటు కోదాడ, హుజూర్‌నగర్, నడిగూడెం, మునగాల ప్రాంతాలతోపాటు ఖమ్మం జిల్లాల నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించేందుకు విస్తృత ప్రచారం చేసి నిరుద్యోగులకు అండగా నిలవాలని భావనతో ఈ జాబ్ మేలను ఏర్పాటు చేశావని మంత్రి తెలిపారు. సుమారు 365 కంపెనీలను ఆహ్వానించగా 350కి పైగా సంస్థలు జాబ్‌మేళాలో పాల్గొన్నాయని ఆయన తెలిపారు.





## ఉద్యోగం వచ్చేవరకు నిరుద్యోగులకు అండా...

జాబ్‌మేళాలో దరఖాస్తు చేసుకున్న ప్రతి అభ్యర్థికి ఉద్యోగం లభించే వరకు అవసరమైన సదుపాయలను, సత్వర పరిష్కారాన్నికొనసాగిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.కంపెనీలు తదుపరి దశలో ఎంపిక చేస్తామని చెప్పినా అభ్యర్థులు తమ కార్యాలయంతో సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు.

## త్వరలో 'టాస్క్' కేంద్రం

కోదాడలో త్వరలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడమే కేంద్రం లక్ష్యమన్నారు.మెగా జాబ్‌మేళాలో 350కి పైగా కంపెనీలు పాల్గొని 5,725 మంది అభ్యర్థులను ప్రాథమికంగా ఎంపిక చేయడం గొప్ప విజయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన అధికారులు, కంపెనీల ప్రతినిధులు, సుమారు 700 మంది వాలంటీర్లను అభినందించారు.డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, డిప్లొమా, ఐటీఐ, ఫార్మసీ తదితర విద్యార్హతలు కలిగిన యువతకు ప్రైవేటు రంగంలో మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగాలు పొందిన యువత కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.జాబ్‌మేళా విజయవంతానికి సహకరించిన జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, పరిశ్రమల శాఖ, సింగరేణి అధికారులు, కంపెనీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లకు మంత్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# పుస్తకాల బ్యాగ్ కు సెలవు... ఆటపాటలతో చదువు!

మొదటిపేజీ తరువాయి



నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులకు వారి వయస్సుకు అనుగుణంగా ఆటలు, పాటలు, కథలు, పద్యాలు, క్విజ్, చిత్రలేఖనం, ఉపన్యాసం, అనుకరణ, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమలోని ప్రతిభను ప్రదర్శించారు. బాలసభ కార్యక్రమంలో విద్యార్థులకు తమ ప్రతిభను స్వేచ్ఛగా ప్రదర్శించే అవకాశం కల్పించారు. ప్రసంగాలు, పాటలు, పద్యాలు, కథలు, నృత్యాలు, వేషధారణ తదితర కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకున్నారు.పింక్ కలర్ డే సందర్భంగా విద్యార్థులు పింక్ రంగు దుస్తులు, వస్తువులతో కార్యక్రమంలో పాల్గొన్నారు. పింక్ రంగును గుర్తించడం, ఆ రంగులో ఉండే వస్తువులు, పువ్వులను గుర్తించడం, పింక్ రంగు ప్రత్యేకతలను తెలియజేసే రైమ్స్ పాడటం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. తద్వారా విద్యార్థులకు రంగులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీవనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులు స్వయంగా పాల్గొని, పరిశీలించి, ఆలోచించి, అనుభవం ద్వారా నేర్చుకున్నప్పుడు ఆ జ్ఞానం జీవితాంతం గుర్తుండిపోతుందన్నారు. ప్రతి విద్యార్థిలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి, దానికి అనుగుణంగా అవకాశాలు కల్పించడం పాఠశాల బాధ్యత అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో బాధ్యతాయుతమైన, సృజనాత్మకమైన నాయకులుగా ఎదగడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, బండారు భవాని, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రం, గుండ్ల ఆంజనేయులు, రామణబోయిన మౌనిక, అబ్బగాని మంజుల తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు రూ. 10,000 విరాళం అందించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్ తో పాటు కాలనీ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తూ, తమ కాలనీ గణేష్ ఉత్సవాలకు ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ కి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజాజ్యోతి

ఆదివారం 20 సెప్టెంబర్ 2026

# స్నేహ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న - ఎస్పీ అక్షంక్ష్ యాదవ్

**భువనగిరి,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)**





భువనగిరి పట్టణం లోని బంజా రాహిల్స్ 31వ వార్డులో ఘనంగా అన్నప్రసాద,కార్యక్రమం బంజా రాహిల్స్ 31వ వార్డులో,స్నేహా యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్య క్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నప్రసాదాన్ని కందుల నర్సిరెడ్డి మరియు కందుల లక్ష్మారెడ్డి సహకారం తో ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ యువత ఇలాంటి సేవా కార్య క్రమాలను ముందుకు తీసుకెళ్లడం అభినంద నీయమని,ప్రజలను ఒక చోట చేర్చి అందరూ కలిసి పాల్గొనడం ద్వారా ఐక్యత,సోదరభావం మరింత బలపడతాయని అన్నారు. యువత సమాజ సేవలో చురుకుగా పాల్గొని ప్రజలకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్ వార్డు సభ్యులు బానోత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడంలో స్నేహా యూత్ సభ్యులు గుండూరు,రజనీకాంత్ గంగసాని నరేశ్,తోట విజయకుమార్,జోగు పురుషోత్తం,జటంగి సాయిగణేశ్,కాటం వినీత్ కుమార్,దడ్డి చరణ్,శ్రీరాం హరిబాబు,కందుల లక్ష్మారెడ్డి, సైదులు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సమావేశానికి ఎజెండా అవసరం ఉన్నట్టా లేనట్టా

## గరం గరంగా మండల సర్వసభ సమావేశం

**ఆలేరు, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**






సమావేశానికి ఎజెండా పంపడం అవసరం లేదా అని జేఏసీ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు జూకంటి అనిల్ అధికారులను ప్రశ్నించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ సమావేశం వాడివేడిగా జరిగింది. సమావేశంలో పలు సమస్యలపై సర్పంచులు, అధికారులు మధ్య చర్చ జరిగింది. ఈ సందర్భంగా టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకా అనిల్ కుమార్ మాట్లాడుతూ. ఎజెండా లేకుండానే మండల సర్వసభ సమావేశాన్ని ఎలా నిర్వహిస్తారని ఎంపీడీఓను ప్రశ్నించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమావేశంలో చర్చించి పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యలను సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆలేరు మండలంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని, ఇనుప స్తంభాల స్థానంలో సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని పలుమార్లు విద్యుత్ అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ కు సంబంధించిన అధికారులు గ్రామాల్లో సరిగ్గా పనిచేయడం లేదని తెలిపారు. వైద్యం విషయంలో డాక్టరు ఇచ్చిన సర్టిఫికెట్ సరికాదని కంప్యూటర్ ఆపరేటర్ నీనే డాక్టరు అని వ్యవహరించడం ఎంతవరకు సత్యమని అన్నారు. గ్రామాలలో అధికారులు వైద్య మీద సరైన అవగాహన చూపడం లేదన్నారు. అధికారులు ప్రభుత్వ మీద కపట ప్రేమ చూపకూడదన్నారు. ఇలాంటివి మరొకసారి రిపీట్ కావద్దని ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తానని చెప్పిన మాటలు కాకుండా పనిచేసి చూపించాలని అధికారులను కోరారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన అంశాలు, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలను సమావేశంలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఆంజనేయులు, పిఎసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్రెడ్డి, ఎంపీ ఓ అనురాధ దేవి, ఏపీవో అరుణకుమారి, ఏవో శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఏఈ నవ్య, ఆర్డబ్ల్యూఈ సుప్రియ, ఆర్ అండ్ బి ఏ ఈ కరుణాకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఉమారాణి, ఆండాలు, వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణంలోని గణేష్ మండపాలను సందర్శించిన

## జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్

**భువనగిరి,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)**



భువనగిరి పట్టణంలోని వివిధ వినాయక మండపాలను సందర్శించి దిశా నిర్దేశం చేసినయాదాద్రి జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ అనంతరం గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద భక్తుల రద్దీ, భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడి,ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో పాటు ప్రశాంతమైన వాతావ రణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖకు సహకరిం చాలని సూచించారు. అనంతరం గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్య క్రమంలో పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాలు మరియు రాబోయే నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ సంఘట నలకు తావు లేకుండా ప్రశాంతంగా సురక్షితంగా జరిగేలా పోలీసు శాఖ అన్ని ముందస్తు,భద్రతా చర్యలు చేపడుతోందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు “భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను జరుపు కుందాంపరస్పర సహకారంతో శాంతి భద్రతలను కాపాడు కుందాం. గణనాథుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖ శాంతులు,సౌభాగ్యం వెల్లివిరియాలి. గణేష్ ఉత్సవ,కమిటీ నిర్వాహ కులు,భక్తులు పోలీసు శాఖ సూచనలు మరియు భద్రతా,నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలను విజయ వంతంగా నిర్వహించాలని ఎస్పీ కోరారు.

# విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

## - ఈనెల 26న ఆలేరులో జరిగే ఏఐఎస్ఎఫ్ 90 వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

## - ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్







**ఆలేరు సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ల మంజూరీలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శాంతి కుమార్ విమర్శించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ మండల మహాసభను ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కందుల మధు అధ్యక్షతన ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆయన విమర్శించారు. కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల్లో సమస్యలు విలయ తాండవం చేస్తుంటే ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా ప్రైవేట్ విద్యా రంగాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో కనీస వసతులు లేక విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు గురవుతున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన దుయ్యబట్టారు. తక్షణమే సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను మొత్తం ఒకేసారి విడుదల చేయాలని లేనిపక్షంలో మంత్రుల క్యాంప్ కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 26న ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను మరియు యాదాద్రి భువనగిరి జిల్లా నాలుగవ మహాసభ జయప్రదం చేయుట కొరకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షులుగా సాయినాథ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉదయ్ చరణ్, ప్రధాన కార్యదర్శిగా చండీశ్వర్ ఉపాధ్యక్షులుగా సోమనాథ్, అభి సహాయ కార్య దర్శులుగా దినేష్, సాయికిరణ్ కోశాధికారిగా వెంకట్ సూర్య ఎన్నికయ్యారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలునాయక్ చొరవతో పందిరిగుండు తండాకు తాగునీరు







**నేరేడుగొమ్ము, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి) :**

నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండలం పందిరిగుండు తండా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యపై దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వెంటనే స్పందించారు. విషయం ఎమ్మెల్యే దృష్టికి రాగానే ఇరిగేషన్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసి తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే బాలు నాయక్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు పందిరిగుండు తండాకు చేరుకుని సమీపంలోని పెండ్లిపాకుల రిజర్వాయర్ నుంచి మొండి కట్టల చెరువులో ఏర్పాటు చేసిన బావిలోకి నీటిని తరలించారు. అనంతరం అక్కడి నుంచి బోర్ల సహాయంతో తండాలకు నీటిని సరఫరా చేశారు. దీంతో పందిరిగుండు తండా గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామస్తులకు తాగునీరు అందుబాటులోకి వచ్చింది. తాగునీటి సమస్యను తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే స్పందించి అధికారులను రంగంలోకి దించి సమస్యను పరిష్కరించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు: సర్పంచ్, గ్రామస్తులు పందిరిగుండు తండా సర్పంచ్, గ్రామస్తులు మీడియాతో మాట్లాడుతూ.. తమ తాగునీటి సమస్యను ఎమ్మెల్యే బాలు నాయక్ దృష్టికి రాగానే ఆయన వెంటనే స్పందించారని తెలిపారు. అధికారులను నేరుగా తమ తండాకు పంపించి తాగునీరు అందేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు ఎమ్మెల్యే బాలు నాయక్ తక్షణమే చొరవ చూపడం అభినందనీయమని పేర్కొన్నారు. సమస్యను త్వరగా పరిష్కరించి తాగునీరు అందించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమస్య పునరావృతం కాకుండా చర్యలు: అధికారులు సంబంధిత అధికారులు మాట్లాడుతూ.. పందిరిగుండు తండాలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఇరిగేషన్, మిషన్ భగీరథ శాఖల మధ్య సమన్వయంతో నీటి సరఫరాను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఇకపై తాగునీటి సమస్య పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీటి సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని అధికారులు తెలిపారు.

# గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 19,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్ లో ఉన్న విగ్నేశ్వర ట్రేడర్స్ పక్కన ఉన్న రేకుల షెడ్డులో సుమారు 80-85 సంవత్సరాల వయసున్న గుర్తుతెలేని వృద్ధురాలి మృతదేహం లభ్యమైనట్లు టూ టౌన్ సిఐ జె.సోమనర్సయ్య తెలిపారు. రేకుల షెడ్డు నుండి ప్రియమైన దుర్వాసన రావడంతో గుర్తించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పరిశీలించగా బూడిద రంగు టాప్ వేసుకున్న, సుమారు 5 అడుగుల ఎత్తు గలిగిన మృతదేహం టీ కంపోజ్ అయిన స్థితిలో లభించిందని, మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలోని మార్చురీకి తరలించి భద్రపరిచినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు టూ టౌన్ పోలీసులకు 8712667749,8712670150 నెంబర్ల కు సమాచారం అందజేయాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



# ఆపదలో ఉన్న కుటుంబానికి ఆపన్నహస్తం అందించిన జోగయ్య

**మల్లేపల్లి, సెప్టెంబర్ 19,(ప్రజాజ్యోతి):**

గ్రామానికి చెందిన కుంచం గిరి సన్నాఫ్ వెంకటయ్య గత కొద్ది రోజుల క్రితం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నాయక్‌ను కలిసి తనకు బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ అయి తీవ్ర అనారోగ్యానికి గురైనట్లు వివరించారు. వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. దీంతో స్పందించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నాయక్ వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. ఈ మేరకు జోగయ్యకు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఆర్థిక సాయం అందజేసిన జోగయ్యకు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, చికిత్సకు అవసరమైన సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కుంచం విప్పు, శ్రీరాములు, రాజు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# నిమజ్జనానికి భారీ భద్రత

## - తంగడపల్లిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్
## - డీఎస్పీ ఆదేశాలతో రంగంలోకి సాయుధ బలగాలు
## - శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు
## - చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్





**చౌటుప్పల్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

వినాయక నిమజ్జన ఉత్సవాల వేళ శాంతిభద్రతల పరిరక్షణ కోసం చౌటుప్పల్ పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఉత్సవాల మాటున ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరిస్తూ, ప్రజల్లో భద్రతా భావాన్ని నింపేందుకు పోలీసులు సాయుధ బలగాలతో భారీ కవాతు నిర్వహించారు. చౌటుప్పల్ డీఎస్పీ పి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. మన్మధ కుమార్ ఆధ్వర్యంలో తంగడపల్లి లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు ప్రత్యేక సాయుధ బలగాలు (ఏఆర్ పోలీసులు) తుపాకులు ధరించి కవాతులో కదం తొక్కారు. ఈ సందర్భంగా సీఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ.. వినాయక నిమజ్జన వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో జరుపుకోవాలని సూచించారు. పండుగ పూట చిల్లర తగాదాలు, ఆకతాయి చేష్టలు, ఘర్షణలకు దిగే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచామని, అసాంఘిక శక్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా వేడుకలు పూర్తి చేసుకునేందుకు పోలీస్ యంత్రాంగం 24 గంటలూ అందుబాటులో ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు రౌండ్ ది క్లాక్ పెట్రోలింగ్, తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ కవాతులో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, సాయుధ బలగాలు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన డాక్టర్ వేణుధర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 19,(ప్రజాజ్యోతి):**

చిలకమర్రి గ్రామానికి చెందిన అదాసు మురళిశ్రీదేవి దంపతుల కుమారులు జీవన్, మైథిలీల జన్మదిన సందర్భంగా టీపీసీసీ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం శ్రీనివాస్, చిన్నర్సలపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎల్లయ్య, కోర్ర తండా ఉపసర్పంచ్ నాగరాజు నాయక్, చింతకుంట్ల ఉపసర్పంచ్ బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదర్,నగేష్, గిరి, రమేష్, అంబేద్కర్,సురేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




# చెత్తను వాహనాలకు ఇవ్వండి.. కాలువల్లో వేయవద్దు

## - హాలియా మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి

**హాలియా, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**

ఇళ్లు వాణిజ్య సముదాయాల నుంచి వెలువడే చెత్తాచెదారాన్ని, వ్యర్థాలను మున్సిపల్ కాలువల్లో పడవేయకుండా మున్సిపాలిటీకి చెందిన పారిశుధ్య వాహనాలకే అందించాలని హాలియా మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణ పరిధిలోని పేరూరు ఎల్-1 మైనర్ కాలువ పూడికతీత పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి,పనుల పురోగతిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలువల్లో వ్యర్థాలు పడేయడం వల్ల నీటి ప్రవాహానికి తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా పట్టణంలో పారిశుధ్య లోపం ఏర్పడి ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. నిబంధనలను ఉల్లంఘించి కాలువల్లో వ్యర్థాలు చెత్త పడేసే వారిని గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు భారీగా జరిమానాలు విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు.




# శ్రీశైలంలో నీళ్లున్నా మోటార్లు ఆన్ చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఫైర్

**దేవరకొండ, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి) :**

శ్రీశైలం జలాశయంలో పుష్కలంగా నీటి నిల్వలు ఉన్నప్పటికీ, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం మోటార్లను పూర్తి స్థాయిలో నడపకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర సాగునీటి కష్టాలు తెచ్చిపెడుతుంది. అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన దేవరకొండలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన ముఖ్య అంశాలు:**

**10 గంటలకే పరిమితమైన మోటార్లు:**

కల్వకుర్తి ప్రాజెక్టు పరిధిలో మొత్తం 5 మోటార్లు సిద్ధంగా ఉంటే, ప్రభుత్వం కేవలం 1 లేదా 2 మోటార్లను మాత్రమే నడుపుతోంది. అదీ కూడా కేవలం పగటిపూట 10 గంటలకే పరిమితం చేస్తూ, 24 గంటలు నడపాల్సిన మోటార్లను నిలిపివేసి రైతులను నట్టేట ముంచుతున్నారు.

**3 లక్షల ఎకరాల ఆయకట్టు ఆగం:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసిన ఈ ప్రాజెక్టు ద్వారా 3 లక్షల పై చిలుకు ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందాల్సి ఉంది. కానీ ప్రస్తుత ప్రభుత్వ చేతకానితనం వల్ల నీళ్లున్నా ఎత్తలేని దుస్థితి నెలకొంది.



**ఇది కాంగ్రెస్ తెచ్చిన కృత్రిమ కరువు:**

రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితి కాలం తెచ్చిన కరువు కాదు.. ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువే. ఎల్-నినో సాకులను ముందుపెట్టి కాంగ్రెస్ పాలకులు రైతులను నిలువునా మోసం చేస్తున్నారు.

**డిమాండ్లు:**

కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టు మోటార్లను తక్షణమే 24 గంటల పాటు, పూర్తి స్థాయిలో నడిపి చివరి ఆయకట్టు రైతు వరకు సాగునీరు అందించాలి. కల్వకుర్తి ఎత్తిపోతల నుండి తక్షణమే డిండి ప్రాజెక్టును నింపి, ఈ ప్రాంత రైతాంగాన్ని, పంటలను కాపాడాలి. రైతుల సాగునీటి అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం అలసత్వం వీడకుంటే, రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని రవీంద్ర కుమార్ హెచ్చరించారు.

ప్రజాజ్యోతి

ఆదివారం 20 సెప్టెంబర్ 2026

# దేవరకొండలో వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నేనావత్ కిషన్ నాయక్









**దేవరకొండ, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ పట్టణంలోని పలు వార్డులలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వెలసిన గణేష్ మండపాలను బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ శనివారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి మండపం వద్ద నిర్వాహకులు, స్థానిక ప్రజలతో కలిసి ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నేనావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ... బొజ్జ గణపయ్య అనుగ్రహంతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. మండపాల నిర్వాహకులు ఎంతో నిష్ఠతో, ఆధ్యాత్మిక చింతనతో నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఐకమత్యానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే వినాయక చవితి వేడుకలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో, సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, స్థానిక యూత్ సభ్యులు మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగిల్ విండో చైర్మన్‌గా మస్తాన్‌బాబు ప్రమాణస్వీకారం

## - అధికారికంగా బాధ్యతల స్వీకరణ

## - రైతాంగ సంక్షేమమే ధ్యేయం





**చౌటుప్పల్,సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సింగిల్ విండో) నూతన చైర్మన్‌గా ఈడుదుల మస్తాన్‌బాబు యాదవ్ శనివారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాలకవర్గ సభ్యుల సమక్షంలో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. సహకార సంఘం బలోపేతంతో పాటు రైతాంగ సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. రైతులకు అవసరమైన పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో, పారదర్శకంగా పంపిణీ చేయడానికి తొలి ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. దళారుల ప్రమేయం లేకుండా ప్రతి రైతుకు సంఘం సేవలు చేరేలా చూస్తామన్నారు. చౌటుప్పల్ సొసైటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, అన్నదాతల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పాలకవర్గ సభ్యులు (డైరెక్టర్లు), సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ మస్తాన్‌బాబును శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**ఆలేరు సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన టంగుటూరు గ్రామానికి చెందిన వడ్డేపల్లి సిద్దేశ్వర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొలనుకొండ వారికి శ్రీ వీరాంజనేయ రాజక సంఘం ఆధ్వర్యంలో అభినందిచి శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వడ్డేపల్లి కిషన్, ఉపాధ్యక్షుడు ముదిగొండ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గజరాజు మధు, జంగిరూ,విరమల్లు,సారయ్య, బాలరాజు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# వానరానికి అంత్యక్రియలు నిర్వహించిన గ్రామపంచాయతీ సిబ్బంది

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):**

నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం లో ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట గుర్తుతెలియని వాహనం ఢీకొని వానరము మృతి చెందినది. ఈ సంఘటన జరిగిన వెంటనే స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ గ్రామపంచాయతీ సిబ్బందితో వానరానికి పూలమాలలు వేసి అంత్యక్రియలు నిర్వహించారు.



# మందనపల్లి మాజీ సర్పంచ్ డొంకెన నాగమణికి పరామర్శ

**ఆలేరు సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కామ్రేడ్ డొంకెన నాగమణి అనారోగ్యానికి గురవడంతో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు తమ్మడి అంజయ్య, కర్రె స్వామి, కుర్రి మార్కండేయ, యెలగందుల సిద్దులు, కడకంచి బీరయ్య,ఆర్.ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు ‘భాస్కర్’ భరోసా

## - ఈ ఎల్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొలువుల పండుగ

## - 100 మందికిపైగా యువతకు ఉపాధి కల్పన- ఆరు నెలలకోసారి జాబ్ మేళా నిర్వహిస్తాం

## - ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్







**చౌటుప్పల్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లక్కారం వివిఆర్ ఫంక్షన్ హాల్ లో నిరుద్యోగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత మెగా జాబ్ మేళాను ఆయన శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ భాస్కర్ మాట్లాడుతూ.. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు సరైన వేదిక కల్పించాలనే సంకల్పంతోనే ఈ జాబ్ మేళా చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో అర్హత కలిగిన యువతీయువకులకు కార్పొరేట్ కంపెనీల్లో అవకాశాలు దక్కేలా చొరవ తీసుకుంటున్నామన్నారు. నేడు నిర్వహించిన మేళాలో సుమారు 100 మందికి పైగా అభ్యర్థులు వివిధ ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికై ఉపాధి పొందారని హర్షం వ్యక్తం చేశారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ తరహా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని భాస్కర్ హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో నిరుద్యోగుల ప్రయోజనార్థం ప్రతి ఆరు నెలలకు ఒకసారి స్థానికంగా జాబ్ మేళాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఆయన నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, కంపెనీల హెచ్ఆర్ బృందాలు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువతీయువకులు పాల్గొన్నారు.

# విబిజిరాంజి పథకం లో భాగంగా వర్షపు నీటి పరిరక్షణ గుంతల నిర్మాణం చేపట్టాలి

## చేపపిల్లల పెంపకం,తీగ జాతి పంటలకు ప్రభుత్వం సబ్సిడీ

## -ఎంపిడిఓ శేషగిరిశర్మ






**మిర్యాలగూడ,సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి):**

విబిజిరాంజీ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి మ్యాజిక్ సోక్ పిట్, కమ్యూనిటీ సోక్ పిట్, బోర్ వెల్ రీఛార్జి కట్టడాలు, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ నిర్మించాలని ప్రతి రైతుకు ఫారం పాండ్ కట్టుకోవడం వల్ల చేప పిల్లల పెంచుకోవడానికి తీగజాతి పంటలు వేసుకోవడానికి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని అదేవిధంగా లేబర్ రిపోర్టు పెరగడానికి అవకాశం ఉంటుందని ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ తెలిపారు. శనివారం మండల పరిషత్ ప్రత్యేక అధికారి డాక్టర్ జె.వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూమిర్యాలగూడ మండలంలో మంజూరైనా 12 అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్స్ నిర్మాణం పనులుప్రారంభించాలని సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులనుకోరారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, అర్హులు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకొవాలని తహసిల్దారు పి.శ్రీనివాస్ కోరారు.ఎరువులు, విత్తనాల సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ రైతులకు నాణ్యమైన ఇన్ పుట్ లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని వ్యవసాయ అధికారి ఎం.రుషేంద్రమణి తెలిపారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్ రెండు జతల యూనిఫాం పంపిణీ చేసినట్లు మండల విద్యాధికారి డి.ధర్మానాయక్ తెలిపారు. పశువులకు టీకాలు, నట్టల నివారణ మందులు కృత్రిమ గర్భధారణ చేసినట్లు పశుసంవర్ధక అధికారి డాక్టర్ చింత జ్ఞానేశ్వర్ ప్రసాద్ తెలిపారు. తక్కెళ్లపాడు ఆలగడప లక్ష్మీపురంలో ఇంకా ప్రారంభం చేయని వివో బిల్డింగులు వెంటనేప్రారంభించాలని, ఎస్బిఎం నిధుల కింద మంజూరు చేయబడిన డ్రైన్ ఎండ్ కమ్యూనిటీ సోక్ పిట్లు తొందరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఏఈ వరలక్ష్మి సర్పంచులకు తెలిపారు. విద్యుత్తు ఎఇ అమర్ సింగ్ సమావేశానికి రాకుండా లైన్ మెన్ హాజరైనందుకు సర్పంచులు ఏఈ రావాలని పట్టుబట్టారు. వాటర్ ట్యాంక్ తండా దగ్గర ఆర్ 5 ఎత్తిపోతల పథకానికి చెందిన రిపేర్ పనులు పూర్తి చేసినట్లు నీటిపారుదల ఏఈ ప్రభాకర్ తెలిపారు.గర్భిణీలకు టిటి మొదటి రోజు రెండవ డోసు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు అందజేసినట్లు, ప్రభుత్వ ఆసుపత్రిలో 153 సాధారణ కాన్పులు చేయించుకున్నారని 316 మంది పిల్లలకు బీసీజీ వేసినట్లు 630 మందికి మీజిల్స్ వేసినట్లు 1390 ల్యాబ్ పరీక్షలు నిర్వహించినట్లు మండల వైద్యాధికారి పీహెచ్సి డాక్టర్ ఎస్కె.మొయిద్ తెలిపారు.మిర్యాలగూడ నుండి దిలావర్పూర్ వరకు రోడ్డు వెడల్పు పని వయా టీక్యతాండ ప్రగతిలో ఉన్నదని ఆర్ అండ్ బి ఏఈ రాంబాబు తెలిపారు. బిందు సేద్య పరికరాలపై 90 శాతం ఎస్సీ ఎస్టీ రైతులకు, 80 శాతం చిన్న సన్న కారు రైతులకు, 70 శాతం పెద్ద రైతులకు రాయితీ కల్పిస్తున్నట్టు 12, 20 ఎకరాల వరకు మాత్రమే డ్రిప్ రాయితీ ఉందని ఆయిల్ ఫాం సాగు చేసుకునే రైతులు దరఖాస్తు చేసుకోవాలని హార్టికల్చర్ అధికారి ఎస్కే.నసీమా తెలిపినారు. ప్రతి గ్రామంలోని సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ల ఫారం పాండు తవ్వుకొనుటకు రైతులకు, ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తవ్వుకొనుటకు జలసిరి పనులపై అవగాహన పెంచుటకు గ్రామాలలో తెలియజేయాలని ప్రత్యేక అధికారి ఎపిఎంలకు కోరారు. గ్రామాలలో ఇంకా ప్రారంభించని ఇందిరమ్మ ఇండ్లు రద్దు చేయుటకు లబ్ధిదారుల పేర్లు తెలపాలన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

ఆదివారం 20 సెప్టెంబర్ 2026

# వైటిపిఎస్ ఎం ఇ ఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో పేదలకు చేయూత

**దామరచర్ల, సెప్టెంబర్ 19,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రమైన దామరచర్ల లోని ఎస్సీ కాలనీలో శుక్రవారం రాత్రి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎం ఇ ఎఫ్) ఆధ్వర్యంలో పేదలు, విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు , నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఎం ఈ ఎఫ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పెదపాక సత్యం, ఎమ్మార్పీఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సందాల శంభయ్య, హెచ్ రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఈ కార్యక్రమంలో వృద్ధులు వితంతువులకు 25 కేజీల చొప్పున బియ్యం, విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి సంక్షేమం ధ్యేయంగా తమ యూనియన్ తరపున చేయూత అందించడం జరుగుతుందని అన్నారు. ఇంత మంచి ఆలోచన చేసి, ఎస్సీ కాలనీలో తమ వంతు సహాయ సహకారాలు అందించడం పట్ల ఎంఈఎఫ్ యూనియన్ కు సందాల శంబయ్య అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ డి ఈ లు వంగూరి వెంకన్న, శ్రీనివాస్, తిప్పారు రమేష్, చర్ల శ్రీను, కాకాటి రాము, హెచ్ఎం రాజు, ట్రాన్స్కో జేఎల్ఎం మధు తదితరులు పాల్గొన్నారు.






# గణనాథుల సేవలో ఈఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

**- పలు కాలనీల్లో వినాయక మండపాల సందర్శన..**

**ప్రత్యేక పూజలు - ఘన స్వాగతం పలికి శాలువాలు, పూలమాలలతో సత్కరించిన నిర్వాహకులు**

**- గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష**

**చౌటుప్పల్, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)**

చౌటుప్పల్ మండల పరిధిలోని దేవలమ్మ నాగారంలో వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక కోలాహలం నెలకొంది. శనివారం గ్రామంలోని వివిధ కాలనీల్లో భక్తులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో కొలువుదీరిన పలు గణనాథులను ఫౌండేషన్ చైర్మన్ ఈఎల్ వి భాస్కర్ దర్శించుకున్నారు. ప్రతి మండపం వద్ద ఆయన స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు.అంతకుముందు గ్రామానికి విచ్చేసిన భాస్కర్‌కు ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు బాణసంచా కాల్చి, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం ఉత్సవ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఆయనను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఈఎల్వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి కరుణాకటాక్షాలతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఎలాంటి విఘ్నాలు లేకుండా ప్రతి కుటుంబం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. యువత ఆధ్యాత్మిక భావనతో పాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, సమాజ హితం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.గ్రామాల్లో ఇలాంటి పండుగలు సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ప్రజల మదిలో చెరగని ముద్ర.. కామ్రేడ్ రణబోతు భిక్షమారెడ్డి

**- ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటం**

**- ఐదవ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు**

**నడిగూడెం, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేసిన ప్రజా ఉద్యమ నాయకుడు కామ్రేడ్ రణబోతు భిక్షమారెడ్డి అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. కామ్రేడ్ రణబోతు భిక్షమారెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రణబోతు భిక్షమారెడ్డి సీపీఎం మాజీ గ్రామ శాఖ కార్యదర్శిగా, కోఆపరేటివ్ బ్యాంకు మాజీ సభ్యుడిగా, రైతు సంఘం మండల నాయకుడిగా పనిచేస్తూ ప్రజలకు సేవలందించారని గుర్తుచేశారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పార్టీ నిర్వహించిన పోరాటాల్లో క్రియాశీలకంగా పాల్గొన్నారని తెలిపారు. సీపీఎం అనుబంధ కార్మిక సంఘం నిర్మాణంలో ఆయన ప్రముఖ బాధ్యత వహించారని పేర్కొన్నారు. రణబోతు భిక్షమారెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆయన చేసిన ప్రజా సేవలు, పోరాట స్ఫూర్తి ప్రజల మదిలో ఎప్పటికీ చెరగని ముద్రగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరట్ల శ్రీనివాస్, ఎస్కే మస్తాన్, పుచ్చ అంజయ్య, ఎస్కే సర్దార్ హుస్సేన్, శాఖ కార్యదర్శి రణబోతు సతీష్ రెడ్డి, రంగారెడ్డి శాఖ కార్యదర్శి కేసగాని భద్రయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి...!

### - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### - 70వ ఎస్ జి ఎఫ్ ఐ క్రీడలు ముగింపు ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే







**మిర్యాలగూడ, సెప్టెంబర్ 19,(ప్రజాజ్యోతి):**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉన్నత స్థాయికి వెళ్లే అవకాశం లభిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ )అన్నారు. శనివారం మండలంలోని తుంగపహాడ్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన 70వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల ముగింపు ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పలు క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించడంతోపాటు, గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో ప్రతిభ కనపరచటం వలన ఉన్నత స్థాయికి వెళ్లేందుకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగివున్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో




ఉపయోగపడతాయని అన్నారు. ఓటమికి కుంగిపోకుండా పట్టుదలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ధర్మనాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండు నరేందర్ గౌడ్, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్జీఎఫ్ క్రీడల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**నల్లగొండ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నకిరేకల్‌లో ఈ నెల 18, 19 తేదీల్లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ౘ+ఖీ) నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో శాలిగౌరారం మండలానికి





చెందిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్-17 బాలికల కబడ్డీ విభాగంలో ఆదర్శ పాఠశాల జట్టు ప్రథమ బహుమతి సాధించగా, అండర్-17 బాలుర కబడ్డీ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించింది. ఈ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజయం సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పోటీల్లో శాలిగౌరారం పీడీ జ్యోతి, ఆదర్శ పాఠశాల పీడీ మల్లేష్, జెడ్పీహెచ్ఎస్ వల్లాల పీడీ సంధ్య, ఇకులపహాడ్ పీడీ వెంకన్న పాల్గొన్నారు. విజయం సాధించిన విద్యార్థులను శాలిగౌరారం ఎంఈఓ మందుల సైదులు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్ అభినందించారు. విద్యార్థులతో పాటు వారికి శిక్షణ అందించిన పీడీలను ప్రత్యేకంగా అభినందించారు.

# నార్కట్‌పల్లి గ్రామంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ నూతన చైర్మన్ కు చెక్కు అందజేత

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) ;**

నార్కట్‌పల్లి గ్రామంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం నిత్య నైవేద్యం కోసం పలువురు దాతల సహకారంతో వచ్చిన రూ. 2,20,000/- (అక్షరాలా రెండు లక్షల ఇరవై వేల రూపాయలు) మొత్తాన్ని గత పాలకుల నుండి నూతనంగా ఎన్నికైన చైర్మన్ బూరుగు జనార్దన్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం నార్కట్‌పల్లి గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ మరియు పుర ప్రముఖుల సమక్షంలో చెక్కును అందజేశారు. అందజేసిన వారిలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ భక్త మండలి సభ్యులు పసునూరి( బియ్యం) శ్రీనివాసులు, పసునూరి దయాకర్, పసునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

### - బీబీనగర్ చెరువును పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు

**భువనగిరి,సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్):**

వినాయక నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. శనివారం బీబీనగర్ చెరువును సందర్శించిన ఆయన నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన ప్రదేశంలో భద్రత, పారిశుద్ధ్యం, విద్యుత్, లైటింగ్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన క్రేన్‌ను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్, ఎంపీడీఓ, డిప్యూటీ తహసీల్దార్, ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.





# గుంటిపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం:

**నిడమనూరు, సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):**

నిడమనూరు సెక్టార్ పరిధిలో గుంటిపల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అనుముల ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపివో విజయలక్ష్మీ మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు, కిశోర బాలికలకు గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గర్భిణీలకు సీమంతాలు,అన్నప్రాసనలు ,అక్షరాభ్యాసాలు చేయించారు. అదేవిధంగా ప్రజలు అందరు కూడా వైట్ రైస్ తగ్గించి మిల్లెట్స్, కూరగాయలు,ఆకుకూరలు, ఐరన్ పుడ్డు తీసుకోవాలని,నూనెలతో వేపుడు చేసే ఆహార పదార్థాలు తినరాదన్నారు.కూల్ డ్రింక్స్ (శీతల పానీయాలు) వాడరాదని పిల్లలకు ఇంట్లో వండిన ఆహార పదార్థాలను మాత్రమే పెట్టాలన్నారు.బయట దొరికే జంక్ ఫుడ్ లాంటివి పెట్టకూడదని అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ లు సైదాబేగం, ఫరీదాబేగం,సర్పంచ్ రూపని పుష్పాలత ,స్కూల్ హెచ్ఎం శ్యామల , సంఘబంధం అధ్యక్షురాలు కుమారి ,అంగన్వాడి టీచర్లు, ఆయా ,తల్లులు , తదితరులు,పాల్గొన్నారు.





# ఆసరా పింఛన్ దరఖాస్తుల పరిశీలన

## - ఇళ్లకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీడీఓ

**వలిగొండ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్):**

ఆసరా పింఛన్ల కోసం నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఎంపీడీఓ జలంధర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దరఖాస్తుదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి అర్హత, వివరాలను పరిశీలించి నమోదు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు పట్టిక, పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో కుంభం వెంకట పాపిరెడ్డి, ఉపసర్పంచ్ మలుగ మాధవి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి షేక్ రసూల్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ ఉద్యోగాల ఉచిత కోచింగ్ స్క్రీనింగ్ టెస్ట్‌కు అభ్యర్థులు హాజరుకావాలి

**నల్లగొండ సెప్టెంబర్ 19.(ప్రజా జ్యోతి ప్రతినిధి**

శాలిగౌరారం: తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నిర్వహించనున్న ఉచిత కోచింగ్ స్క్రీనింగ్ టెస్ట్‌కు సంబంధించిన ముఖ్య సూచనలను శాలిగౌరారం ఎస్ఐ తెలిపారు.స్క్రీనింగ్ టెస్ట్‌కు నమోదు చేసుకున్న అభ్యర్థులు ఉదయం 9 గంటలకు ఎన్‌జీ కళాశాల వద్ద తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. పరీక్షకు బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే తీసుకురావాలని తెలిపారు. సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, కాలిక్యులేటర్లు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు.అభ్యర్థులు పోలీస్ కానిస్టేబుల్ లేదా సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు దరఖాస్తు చేసినట్లు నిర్ధారించే పార్ట్-1 దరఖాస్తు కాపీతో పాటు అక్‌నాలెడ్జ్‌మెంట్ నంబర్ వివరాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. అభ్యర్థులు క్రమశిక్షణ పాటిస్తూ పరీక్షా కేంద్రం నిబంధనలను విధిగా అనుసరించాలని ఎస్ఐ కోరారు.



# దేవరకొండలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

## రూ. 10,000 విరాళం అందించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

**దేవరకొండ, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ పట్టణంలోని 16వ వార్డు, శ్రీ సాయి నగర్ కాలనీలో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ ఉదారత చాటుకున్నారు. ఉత్సవాల నిర్వహణ కోసం ఆయన రూ. 10,000/- (పది వేల రూపాయలు) నగదు విరాళాన్ని అందజేశారు.శ్రీ సాయి నగర్ కాలనీ వినాయక మండప కమిటీ సభ్యులకు ఈ విరాళాన్ని అందజేసిన సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఆ విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్ తో పాటు కాలనీ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి



కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తూ, తమ కాలనీ గణేష్ ఉత్సవాలకు ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ కి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.

# చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ విజయ్

## - ఊట్కూరు లో డీజే వాహనం సీజ్

**నిడమనూరు,సెప్టెంబర్19 (ప్రజాజ్యోతి):**



చట్టాన్ని ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నిడమనూరు ఎస్ఐ విజయ్ హెచ్చరించారు. మండలంలోని ఊట్కూరు గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా చట్టాన్ని ఉల్లంఘించి డీజే సౌండ్ బాక్సులు పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించినందున శనివారం రాత్రి డీజే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు డీజే ఆపరేటర్లు, నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊట్కూరు గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పోలీసుల సూచనలు ధిక్కరించి ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా డీజే సౌండ్ బాక్స్ ఏర్పాటు చేయడంతో ప్రజలకు ఇబ్బంది కలిగిందన్నారు. సమాచారం తెలియడంతో డీజే యాజమాని కందికంటి శ్రీకాంత్,ఆపరేటర్ పగిళ్ళ పరశురామ్, డీజే డ్రైవర్ చింత చందులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. డీజే వాహనాన్ని కూడా సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

# వారం రోజుల్లో జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాల సమస్య ని

# - సీఎం దృష్టికి తీసుకెళ్తా..

## - డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత

## - ఇంటి స్థలంతో పాటు 10 లక్షలు కేటాయించాలి..

## - మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

## - రెండవ రోజు దీక్షలకు సిపిఎం మద్దతు..





**నల్లగొండ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**

నల్లగొండ నగర జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్య పరిష్కారం కోసం వచ్చే వారం రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని నల్లగొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు పున్న కైలాస నేత అన్నారు. టియుడబ్ల్యూజె నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణ జర్నలిస్టుల స్థలాల కోసం చేపట్టిన రెండో రోజు దీక్షకు శనివారం నాడు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజల కోసం జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించడానికి జిల్లా మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల తో కలిసి నల్లగొండ జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. జర్నలిస్టులు అడుగుతున్న ఇళ్లస్థలం న్యాయబద్ధమైనద ని, ధర్మం ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం చేయాల్సిన బాధ్యత తాము చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు జర్నలిస్టులు సమాజానికి బ్యాక్ బోన్ పిల్లర్ల వంటి వారన్నారు. నల్లగొండలో జర్నలిస్టులు నిర్వహిస్తున్న దీక్షల వేదిక నుంచే సీఎం రేవంత్ రెడ్డికి రెండు చేతులు జోడించి కోరుతున్నానని, నల్లగొండలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తానే ముందు ఉండి పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తానన్నారు. జర్నలిస్టులకు ఇంటి స్థలం పొందడం ఆత్మగౌరవం అన్నారు. మంత్రి కోమటిరెడ్డి జర్నలిస్టులకు స్థలాలు ఇచ్చి ప్రతి ఇంటి నిర్మాణానికి రూ. 10 లక్షలు ఇవ్వాలి..

### మాజీ ఎమ్మెల్యే కంచర్ల



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే నల్లగొండ పట్టణ జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు, ప్రతి రిపోర్టర్ కు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం తరపున రూ.10లక్షలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. బీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో నల్లగొండ నగర జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం చేపట్టిన రెండవ రోజు దీక్షలకు సంఘీభావము ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తాను శాసన సభ్యునిగా ఉన్న కాలంలో 113 మందికి ఇళ్ల స్థలాల పట్టాలకై... డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో నాలు ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని ప్లాట్లు కూడా విభజించడం జరిగిందని అన్నారు. జర్నలిస్టులు అందరి దగ్గర దరఖాస్తులు కూడా స్వీకరించామని.. ఈలోగా ఎన్నికలు రావడంతో పట్టాల పంపిణీ ప్రక్రియ ఆగిపోయిందని తెలియజేశారు. న్యాయమైన మీ కోరికను తీర్చవలసిన బాధ్యత నేటి మంత్రి, జిల్లా కలెక్టర్ పై ఉన్నదని, రెడీగా ఉన్న ప్లాట్లను ఫైల్ తెప్పించుకొని అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చే యాలని కోరారు.రాజకీయంగా ఎదిగి,ఉన్నత పదవుల్లో ఉన్నవారు అధికారంలో రాగానే జర్నలిస్టులను మర్చిపోతున్నారని.. మీకు న్యాయంగా రావలసిన ఇళ్లస్థలాల కోసం పోరాటం ఉధ్రుతం చేయాలని సూచించారు సూచించారు. మీకు ఇండ్ల స్థలాలు దక్కేవరకు ప్రభుత్వం పై పోరాటం చేయాలని అందుకు బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ మాజీ శాసనసభ్యుని గా తన సహకారం ఎప్పుడూ ఉంటుందని, మీకోసం ఎక్కడికి రావడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు..

### జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం రిలే నిరాహార దీక్షకు సీపీఎం మద్దతు..

సిపిఎం మద్దతు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి , సీపీఎం పార్టీ నాయకులు దండంపెల్లి సత్తయ్య , కేఈపిఎస్ జిల్లా నాయకుడు పాలడుగు నాగార్జున సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణించాలని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలనే డిమాండ్ న్యాయమైనదని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం టి యు డబ్ల్యు జె, నల్లగొండ జిల్లా కమిటీ చేపట్టిన రిలే నిరాహార దీక్షకు తమ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

టి యు డబ్ల్యు జె నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రదానకార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, యూనియన్ నాయకులు దోటి శ్రీనివాస్, మాధురి యాదగిరి, , జిల్లా యాదయ్య, ఆశ్వక్ అహ్మద్, అబ్బోజు మదనాచారి, పిట్టల రామకృష్ణ, వంగాల శ్రీనివాసరెడ్డి, కత్తుల యాదగిరి, చింత యాదగిరి, ఎండీ సయ్యద్, సోమ చంద్రశేఖర్, తెలగమల్ల దశరథ, ఉయ్యాల లింగయ్య గౌడ్, రమేష్, జాజాల కృష్ణ, రమేష్, చెనగోని గిరిప్రసాద్, మేకల వెంకటరెడ్డి, రెడ్డిపల్లి యాదగిరి, చేపూరి రవి, , సుధాకర్, వెంకన్న, సూరారపు రాంప్రసాద్, నగరా భాస్కర్, కంది సూర్యనారాయణ, అశోక్, గంగాధర వెంకటేశ్వర్లు, స్వామి, తాటికొండ సత్తిరెడ్డి, డి ఎస్ యాదవ్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు.